558) శంకరాభరణం

ప॥ దిష్టి తాకీ ననీ మాయయ్యకు తెరవెయ్యరే। దిష్టించి యెవరినైనా తేరిచూడ నీకురే॥

చ। చప్పుడు సేయక యవసరామని చెప్పరె। అప్పుడు మజ్జనమాడేనని చెప్పరే।
కప్పురంపు సురటులా విసరే ననరే। అప్పుడు సతులు తాను ఆరగించే ననరే॥

చ॥ దంతపు చవికెతో యేకాంత మాడే ననరే। అంతరంగమున నృత్తమాడే ననరే।
దొంతి వేడుక పూలతోటలో నున్నాడనరే। చెంతల కేళాకూళి చెంత నున్నాడనరే॥

చ॥ పట్టంపు రాణియు తాను పవ్వళించుచున్నా డనరే। రట్టుగా నెవ్వరినైన రాకుమనరే।
అట్టె యలమేల్మంగాధిపతి వేంకటేశ్వరు। నిట్టె ఒకరినొకరిని సేవించుమనరే॥